నిరుద్యోగులు ఆలన్న యాప్‌ను వినియోగించుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న యాప్ రూపకర్త చక్రవర్తి

దేవరకద్ర, జూన్ 7: నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ, యువకులు ఆలన్న యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆలన్న యువ ఉద్యోగ యాప్ రూపకర్త చక్రవర్తి సూచించారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం, ప్రైవేట్ కోచింగ్‌లో శిక్షణ కోసం వేల రూపాయలు ఖర్చు పెట్టరాదనే ఉద్దేశంతో 2023 ఆగస్టు నుంచి నియోజకవర్గ నిరుద్యోగుల కోసం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి యాప్‌ను రూపొందించారని, ఈ యాప్‌లో చేరితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పోటీపరీక్షలకు, కార్పొరేట్ కంపెనీల్లో ఉద్యోగాలతో పాటు, ఉద్యోగుల పదోన్నతి కోసం కూడా ఈ ఉచిత యాప్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, ఐఐ టీ చదివిన విద్యార్థులు మన ఉచిత కోచింగ్‌లో జాయిన్ అవ్వడానికి యాప్‌లో చేరేందుకు 500, 1000 మందికి అవకాశం ఉందన్నారు. ఈ యాప్‌లో ఇప్పటి వరకు దాదాపు ఆరువేల మంది కోచింగ్ తీసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు డోకూర్ నరేందర్ రెడ్డి, నాయకులు జెట్టి నరసింహారెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, ఉమ్మిగారి వెంకటేశ్, దొబ్బలి ఆంజనేయులు, బాలరాజు, కొండా రాఘవేందర్‌రెడ్డి, భార్గవ్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

విత్తనాల కొనుగోలులో అప్రమత్తంగా ఉండాలి

అడ్డాకులలోని విత్తనాల దుకాణంలో తనిఖీ చేస్తున్న ఏడీఏ యశ్వంత్‌రావు

మూసాపేట, జూన్ 7: విత్తనాలు కొనుగోలు చేసేముందు రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏడీఏ యశ్వంత్‌రావు సూచించారు. శుక్రవారం అడ్డాకుల మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల విక్రయ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుఖాణంలో ఏఏ విత్తనాలు ఉన్నాయి. కంపనీలు, వాటికి అనుమతులు ఉన్నాయా లేదా.. రైతులకు విత్తనాలు ఇచ్చే ముందు బిల్లులు ఇస్తున్నారా లేదా అనే విషయాలపై ఆరా తీశారు. అదేవిధంగా రైతులతో మాట్లాడుతూ లూజు ఫ్యాకెట్లలో ఏవరైనా విత్తనాలు ఇస్తే కొనుగోలు చేయ కూడదని, అదేవిధంగా వెంటనే వ్యవసాయాధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎవరైనా నకిలి విత్తనాలు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనవెంట అడ్డాకుల ఏవో శ్రీనివాసులు, మూసాపేట ఏవో రాజేందర్‌రెడ్డి ఉన్నారు.

ఉదారత చాటుకున్న తాసీల్దార్

వైష్ణవికి స్టడీమెటీరియల్‌ను అందజేస్తున్న తాసీల్దార్ నాన్యనాయక్

నవాబ్‌పేట, జూన్ 7 : నవాబ్‌పేట తాసీల్దార్ నాన్యనాయక్ ఉదారతను చాటుకున్నారు. మండలంలోని దొడ్డి పల్లికి చెందిన అనాథ విద్యార్థిని వైష్ణవికి శుక్రవారం స్టడీ మెటీరియల్ అందజేశారు. వైష్ణవి తల్లిదండ్రులు మృతిచెందడంతో అనాథగా మారింది. రెండేండ్ల కిందట అప్పటి కలెక్టర్ వెంకట్రావ్ నవాబ్‌పేట కేజీబీవీని తనిఖీ చేయడానికి వచ్చిన సమయంలో వైష్ణవి దీనగాథను తాసీల్దార్ వివరించారు. దీంతో కలెక్టర్ స్పందించి వైష్ణవి చదువుకు అండగా ఉంటానని చెప్పి ఆర్థిక సాయం అందజేశారు. వెంకట్రావ్ బదిలీపై వెళ్లడంతో విద్యార్థిని ఉన్నత చదువులకు పేదరికం అడ్డంకిగా మారింది. దీంతో వైష్ణవి నానమ్మ లక్ష్మమ్మ శుక్రవారం తాసీల్దార్ నాన్యనాయక్‌ను కలిశారు. చలించిన తాసీల్దార్ 9వ తరగతి చదువుతుండగా, సొంత డబ్బులతో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కులు, స్కూల్ బ్యాగు, స్టడీ మెటీరియల్, పెన్నులు, పెన్సిళ్లు, ప్యాడ్, స్కూల్‌బ్యాగ్ తెప్పించి విద్యార్థినికి అందజేశారు. భవిష్యత్‌లో వైష్ణవి ఉన్నత చదువుకు అండగా ఉంటానని తెలిపారు.

పిడుగుపాటుకు ఆవు మృతి

మృతిచెందిన ఆవు

గండీడ్, జూన్ 7 : పిడుగుపాటుకు ఆవు మృతిచెందిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకున్నది. స్థానికులు కథనం ప్రకారం.. గండీడ్‌కు చెందిన వేపూరి చెన్నయ్య పొలం వద్ద ఆవు కట్టేసి ఉండగా, పిడుగుపడి మృతిచెందింది. ఆవు విలువ రూ.50వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని కోరారు.

విద్యుదాఘాతంతో గొర్రెలు మృతి

మక్తల్, జూన్ 7 : విద్యుదాఘాతంతో మూడు గొర్రెలు మృతిచెందిన ఘటన మండలంలోని లింగంపల్లిలో శుక్రవారం చోటుచేసుకున్నది. గొర్రెల యజమాని సాబన్న తెలిపిన ప్రకారం.. మేత కోసం గొర్రెలను పొలానికి తీసుకెళ్లగా, ట్రాన్స్‌ఫార్మర్‌ను తగిలి మూడు గొర్రెలు మృతి చెందినట్లు బాధితుడు వాపోయాడు.

గృహోపకరణాలు ధ్వంసం

బాలానగర్, జూన్ 7 : మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం పలు ఇళ్లలో గృహోపకరణాలు ధ్వంసమయ్యాయి. స్థానిక సర్వీస్ రోడ్డులోని 33/11 కేవీ హైటెన్షన్ విద్యుత్ తీగలు తెగి సమీపంలోని 11 కేవీ విద్యుత్ తీగలపై పడటంతో పలు ఇళ్లలోని టీవీలు, రిఫ్రిజిరేటర్లు, ఫ్యాన్లు, ఏసీలు కాలిపోయినట్లు బాధితులు తెలిపారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

దేవరకద్ర, జూన్ 7: మండలంలోని గూరకొండ గ్రామ సమీపంలోని బండర్‌పల్లి వాగు నుంచి అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగన్న తెలిపారు. మండలంలోని గూరకొండ గ్రామానికి చెందిన వారు వాగు నుంచి ఇసుక ట్రాక్టర్లను తీసుకొని దేవరకద్రకు వస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేశామని తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

బహిరంగ ప్రకటన

తేది: 07-06-2024

ఇందుమూలముగా సమస్త ప్రజలకు నా క్లయింటు అయిన శ్రీ వంశీ పాలిశెట్టి తండ్రి నరేందర్‌రావ్ పాలిశెట్టి గారి తరపున జారీ చేయు బహిరంగ ప్రకటన యేమనగా మహబూబ్‌నగర్ జిల్లా, బాలానగర్ మండలము, పెద్దాయ్‌పల్లి గ్రామము మరియు శివారులోని సర్వే నెం. 203/ఇ యందలి ఎ. 2-24 గుంటల విస్తీర్ణము నుండి ఎ. 1-38 గుంటల విస్తీర్ణము గల భూమిని భూయజమాని అయిన శ్రీమతి జర్పుల హంసిలి భర్త చంద్రు, నివాసము పెద్దాయ్‌పల్లి గ్రామము, బాలానగర్ మండలము, మహబూబ్‌నగర్ జిల్లా గారి దగ్గర నా క్లయింటు కొనుటకు నిర్ణయించుకొని యజమానికి బయానా చెల్లించి భూ విక్రయ అగ్రిమెంటు పొందియుండిరి. కావున పై కనబరచిన భూమి విషయములో ఎవరికైనను ఎటువంటి అధికారములు, హక్కులు, ఆక్షేపణలు ఉన్న యెడల వాటికి సంబంధించిన పత్రాలతో యుక్తముగా ఈ ప్రకటన వెలువడిన నాటి నుండి (6) రోజులలోపు తమ ఆక్షేపణలను క్రింద కనబరచిన చిరునామాకు తెలియజేయవలెను. నిర్ణయించిన కాలవ్యవధి తర్వాత వచ్చే ఆక్షేపణలను పరిగణనలోనికి తీసుకొనబడవు. అందుకు వారే బాధ్యత వహించవలసి యుండును, ఆక్షేపణలు కాలవ్యవధిలో రాని యెడల ఇట్టి భూమిపై ఎటువంటి ఆక్షేపణలు లేనట్టుగా భావించి కాలవ్యవధి అయిన వెంటనే నా క్లయింటు పై చూయించిన భూమిని తన పేర రిజిస్ట్రేషన్ చేసుకొనగలడు.

హద్దులు:- తూర్పు : శ్రీ తూర్య శ్రీను మరియు మంగి గార్ల ఖాళీ స్థలము.
పడమర : బింతకుంట తాండ నుండి నేషనల్ హైవే-44కు వెళ్ళు దారి
ఉత్తరం : సర్వే నెం. 203 యందు శ్రీమతి లలిత దేవి మరియు శ్రీను గార్ల భూమి
దక్షిణము : సర్వే నెం. 202 యందు శ్రీ బాబురావు గారి భూమి.

GOPAL JHAWAR, Advocate, # 30-141,
Venkateshwara Colony, Jadcherla-509301,
Mahabubnagar Dist. Cell : 9291211196

గ్రూప్ 1 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

● మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 7 : గ్రూప్-1 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్‌లో డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, ప్లయింగ్ స్క్వాడ్‌లు, ఐడెండిఫికేషన్, రూట్ ఆఫీసర్లతో పరీక్ష నిర్వహణపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టీజీపీఎస్సీ ద్వారా ఈనెల 9వ తేదీన నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షకు అన్ని ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలన్నారు. అభ్యర్థులకు పరిక్షా కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలన్నారు. పరిక్షా కేంద్రంలో ఎమర్జెన్సీ కోసం చీఫ్ సూపరింటెండెంట్ తప్పా ఎవరికీ మొబైల్ ఫోన్ల అనుమతిలేదని స్పష్టం చేశారు. కేంద్రాల వద్ద ఆరోగ్య సిబ్బంది, అభ్యర్థులకు తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని చెప్పారు. 15,199 మంది అభ్యర్థులకు 36 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష ఉంటుందన్నారు. హాల్‌టికెట్‌ను WWW.TSPSC.GOV.IN వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. హాల్‌టికెట్‌లో నిర్దేశించిన స్థలంలో ఒరిజినల్ పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోను అంటించాలని, ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు, పాన్‌కార్డు, ఓటర్‌ఐడీ ఇలా ప్రభుత్వ గుర్తింపు పొందిన కార్డు ఏదైనా ఒకటి వెంట తీసుకురావాలని చెప్పారు. హాల్‌టికెట్‌లో ఫొటో సరిగా ముద్రణ లేకపోతే గజిట్ అధికారి ధ్రువీకరణతో మూడు పాస్‌ఫొట్ సైజ్ ఫొటోలతో రావాలన్నారు. అభ్యర్థులు షూస్, స్నాక్స్ ధరించరాదని, కేవలం చెప్పులతో మాత్రమే పరీక్షా కేంద్రానికి రావాలన్నారు. ఉదయం 9 నుంచి 10గంటల వరకు పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉంటుందన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, అదనపు ఎస్పీ రాములు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకుల్లో అధికారుల తనిఖీలు

బంకులో తనిఖీలు చేస్తున్న మెట్రాలజీ అధికారి రామకృష్ణ

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 7 : పట్టణంలోని పెట్రోల్ బంకుల్లో శుక్రవారం మెట్రాలజీ అధికారులు తనిఖీలు చేపట్టారు. మే 27వ తేదీన పట్టణంలోని పలు పెట్రోల్ బంకుల్లో కిరోసిన్ కలిపి అమ్ముతున్నారని వినియోగదారులు ఫిర్యాదుచేయగా, తూ తూ మంత్రంగా తనిఖీలుచేశారు. పలు అనుమానాలతో సీఆర్‌వో సంస్థ ఫిర్యాదు నేపథ్యంలో శుక్రవారం లీగ్ మెట్రాలాజీ శాఖ అధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో పలు పెట్రోల్ బంకుల్లో తనిఖీలు చేశారు. లక్ష్మీ నర్సింహ ఫిల్లింగ్ స్టేషన్, సఫా ఫిల్లింగ్ స్టేషన్ల లో తనిఖీలు చేసి ఎలాంటి ఉల్లంఘన జరగలేదన్నారు. ప్రతి సంవత్సరం విధిగా వెరిఫికేషన్ సర్టిఫికెట్ తీసుకొవాలని, కాలపరిమితి ముగిసిన తర్వాత పంపు వాడినట్లయితే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. వినియోగదారులు ఎలాంటి అనుమానం వచ్చినా సంబంధిత 90106 51783 ఫోన్‌నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

విద్యార్థులకు అభినందనలు

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 7 : షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పదో తరగతి పాసై 2024-25 విద్యా సంవంత్సరానికి కార్పొరేట్ కళాశాలకు ఎంపికైన విద్యార్థులను కలెక్టరేట్‌లో శుక్రవారం కలెక్టర్ రవినాయక్ అభినందించి ప్రవేశ పత్రాలు అందజేశారు. కార్పొరేట్ కళాశాలకు ఎంపికైన విద్యార్థులకు ఉచితంగా ఎంసెట్ శిక్షణతో కూడిన ఇంటర్ విద్యను అభ్యసించవచ్చని తెలిపారు. అనంతరం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పాండు మాట్లాడుతూ ఈ సంవత్సరంలో ఫేజ్-1లోని వివిధ కేటగిరిలో ఎస్సీ-19, ఎస్టీ-11, బీసీ-15, మైనార్టీ-1, దివ్యాంగులు-2 సీట్లను కేటాయించినట్లు తెలిపారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

వాహనాలను తనిఖీ చేస్తున్న సీఐ నాగేందర్‌గౌడ్

బాలానగర్, జూన్ 7 : జాతీయ రహదారిపై వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని జడ్చర్ల సీఐ నాగేందర్‌గౌడ్ అన్నారు. ఈనెల 17న బక్రీద్ పండుగ నేపథ్యంలో బాలానగర్‌లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును శుక్రవారం సాయంత్రం ఆయన పరిశీలించారు. ఎస్సై తిరుపాజీతో కలిసి ఆయన వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ అధికంగా పెరిగిన దృష్ట్యా వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా భారీ వాహనాలను ఎక్కడపడితే అక్కడ నిలుపకూడదన్నారు. వాహనాలు చెడిపోయిన సందర్భాల్లో ప్రమాద సూచికలను ఏర్పాటు చేయాలని సూచించారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్న బాలానగర్ చౌరస్తాలో పైవంతెన ఏర్పాటు చేస్తే తప్పా ప్రమాదాలు తగ్గవని సీఐ పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

మహ్మదాబాద్‌లో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

నారాయణపేట రూరల్, జూన్ 7 : బడిబాట కార్యక్రమం మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో కొనసాగుతోంది. అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొని చిన్నారులందరినీ తప్పకుండా బడికి పంపాలని ఇంటింటికీ తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులను కోరుతున్నారు. నారాయణపేట మండలంలోని తిర్మలాపూర్, శేర్నపల్లి, జాజాపూర్, అమ్మిరెడ్డిపల్లి, కోటకొండ, కొల్లంపల్లితోపాటు తదితర గ్రామాల్లో శుక్రవారం బడిబాట కార్యక్రమం కొనసాగింది. ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న విద్య, కల్పిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు జనార్దన్, కనకప్ప, వెంకటయ్య, కిశోర్‌కుమార్, రవికుమార్, సల్మాన్‌రాజ్, డీఎస్‌వో భానుప్రకాశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఊట్కూర్ మండలంలో..

ఊట్కూర్, జూన్ 7 : ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని, పిల్లలను సర్కారు బడిలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు కోరారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఓబ్లాపూర్, సంస్థాపూర్, నాగిరెడ్డిపల్లి, లక్ష్మీపల్లి, నిడుగుర్తి, మొగ్దుంపూర్, బిజ్వారం గ్రామాల్లో శుక్రవారం హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమం లో హెచ్ఎంలు గురునాథ్, సురేశ్, రవికుమార్, లక్ష్మారెడ్డి, శేఖర్‌రెడ్డి, బన్నేశ్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కృష్ణ మండలంలో..

కృష్ణ, జూన్ 7 : బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని హెచ్ఎంలు రాంరెడ్డి, సురేందర్ కోరారు. మండల కేంద్రంతోపాటు గుడెబల్లూర్, మూడుమాల, కున్నీ తదితర గ్రామాల్లో శుక్రవారం బడిబాటలో భాగంగా ఇంటింటికీ తిరిగి బడిబయటి పిల్లలను బడిలో చేర్పించాలని వారి తల్లిదండ్రులను కోరారు.

మక్తల్‌లో..

మక్తల్, జూన్ 7 : బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మక్తల్ మున్సిపాలిటీతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరుగుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.

మహ్మదాబాద్‌లో..

మహ్మదాబాద్, జూన్ 7 : బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం రాజునాయక్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడు విజయానంద్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జడ్చర్ల మండలంలో..

జడ్చర్ల టౌన్, జూన్ 7 : మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం విస్తృతంగా జయశంకర్ బడిబాట కార్యక్రమం కొనసాగింది. కోడ్గల్ జెడ్పీహైస్కూల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఇంటింటికెళ్లి పిల్లలను సర్కారు బడిలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలోని 10,18వ వార్డుల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. విశాలమైన గదులు, డిజిటల్ తరగతులు, క్రీడా మైదానం, ఉచిత పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, యూనిఫాంతోపాటు గురుకుల కోచింగ్ గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. వేర్వేరు కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, శారద, ఉపాధ్యాయులు అనురాధ, సువర్ణ, పాఠశాల కమిటీ చైర్మన్ మంగ, రాధాకృష్ణ, కౌన్సిలర్లు రాజు, శశికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డాకుల మండలంలో..

మూసాపేట(అడ్డాకుల), జూన్ 7: పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని ఎంఈవో మంజులాదేవి అన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ఉండే ప్రభుత్వ పాఠశాలల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీగా వెళ్తూ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో నాగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బడిబాట పరిశీలన..

మాగనూర్, జూన్ 7 : మండలంలోని ఉజ్జెల్లిలో బడిబాట కార్యక్రమాన్ని మండల నోడల్ అధికారి వెంకటయ్య శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హెచ్ఎం సాయిబాబా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, మహేశ్, అరుణ, భవ్యశ్రీ, కృష్ణవేణి, స్వప్న, ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కోడ్గల్‌లో బడిబాటలో పాల్గొన్న ఎంఈవో మంజులాదేవి

నారాయణపేట మండలం తిర్మలాపూర్‌లో..

కృష్ణ : అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

మక్తల్ అంబేద్కర్‌నగర్‌లో..

ఆర్ఎన్ఆర్ @ రూ.2,536

జడ్చర్ల, జూన్ 7: బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యానికి శుక్రవారం క్వింటా రూ.2,536 ధర పలికింది. 596 క్వింటాళ్ల ఆర్ఎన్ఆర్ రకం ధాన్యం అమ్మకానికి రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.2,536, కనిష్ఠంగా రూ.1,909, మధ్యస్తంగా రూ.2,189 ధర వచ్చింది. 12క్వింటాళ్ల హంసరకం ధాన్యం అమ్మకానికి రాగా, గరిష్ఠంగా రూ.1,808, మొక్కజొన్న 706క్వింటాళ్లు అమ్మకానికి రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.2,407 ధర పలికింది. 13క్వింటాళ్ల వేరుశనగ అమ్మకానికి రాగా, గరిష్ఠంగా రూ.5,890, ఆముదాలు 20క్వింటాళ్లు రాగా, గరిష్ఠంగా రూ.5,628, జొన్నలు 5క్వింటాళ్లు రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.4,277 ధర పలికింది.

ప్రశాంతంగా సప్లిమెంటరీ పరీక్షలు

నారాయణపేట రూరల్, జూన్ 7 : ఎస్సెస్సీ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా కొనసాగాయి. జిల్లావ్యాప్తంగా రెండు పరీక్షా కేంద్రాల్లో గణితం పరీక్షలో 139మంది విద్యార్థులకు 111మంది విద్యార్థులు హాజరు కాగా, 28మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షలన్నీ ప్రశాంతంగా జరిగినట్లు డీఈవో తెలిపారు.

విత్తనశుద్ధిపై అవగాహన

దామరగిద్ద, జూన్ 7 : మండలంలోని వత్తుగుండ్లలో రైతులకు విత్తనశుద్ధిపై విస్తరణ అధికారి గోపాల్ అవగాహన కల్పించారు. విత్తనాలు ఎంచుకునేటప్పుడు అధికారులను సంప్రదించాలన్నారు. ప్రభుత్వ అనుమతి పొందిన డీలర్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు.

కొనుగోలుకు రసీదు తప్పనిసరి

ఫర్టిలైజర్ దుకాణంలో తనిఖీ చేస్తున్న అధికారులు

మరికల్, జూన్ 7 : రైతులు కొనుగోలు చేసే విత్తనాలు, విత్తనాలకు ఖచ్చితంగా రసీదు ఇవ్వాలని తాసీల్దార్ సునీత, ఎస్సై మురళి, ఏవో శివకుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు ఫర్టిలైజర్ దుకాణాలను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

గ్రామకంఠం భూమిని కాపాడాలి

తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వెంకటేశ్

ధన్వాడ, జూన్ 7: మండల కేంద్రంలోని గ్రామకంఠం భూమిని కాపాడాలని సమాచార హక్కుచట్టం కన్వీనర్ వెంకటేష్ శుక్రవారం తాసీల్దార్ సింధూజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని 395, 396, 397, 398 సర్వేనెంబర్ భూమిని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

మొక్కలు నాటుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఊట్కూర్, జూన్ 7 : పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మండల పరిషత్ సూపరింటెండెంట్ కొండయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పగిడిమర్రిలో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. ఇంటి ఆవరణలో పండ్ల మొక్కలు, ప్రభుత్వ స్థలాలు, రోడ్ల పక్కన మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ షహనాజ్‌బేగం పాల్గొన్నారు.

రెండో స్పెల్ మూల్యాంకనం ప్రారంభం

పాలమూరు, జూన్ 7 : ఇంటర్మీడియట్ స్పాట్ వ్యాల్యుయేషన్ క్యాంప్ రెండో స్పెల్ మూల్యాంకనం ప్రారంభించినట్లు క్యాంప్ అధికారి, డీఐఈవో శ్రీధర్‌సుమన్ తెలిపారు. శుక్రవారం కెమిస్ట్రీ, కామర్స్, బాటనీ, జువాలజీ, హిస్టరీ ఐదు సబ్జెక్టుల స్క్రూటినైజర్లతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో చీఫ్ కోడింగ్ అధికారి రాజేశ్వర్‌రావు, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకుడు రవీందర్, ఏసీవోలు పాల్గొన్నారు.

సరిపడా బస్సులను నడిపించాలి

నారాయణపేట రూరల్, జూన్ 7 : విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులను నడపాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి వెంకటేష్ అన్నారు. శుక్రవారం ఆర్టీసీ డీఎం సాయిసుధకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. చాలాగ్రామాలకు సరైన బస్సులు లేక ఉన్నత చదువులకు దూరమయ్యారని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు నడపాలని కోరారు. కార్యక్రమంలో బన్నీ, మహేశ్, అశోక్, సురేశ్ ఉన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన

నారాయణపేట, జూన్ 7 : మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతో మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏఎస్సై శ్రీదేవి తెలిపారు. శుక్రవారం నారాయణపేటలోని వైదిక పాఠశాలలో సమ్మర్ క్యాంప్ విద్యార్థులకు బాల్యవివాహాలు, ఈవ్‌టీజింగ్, సోషల్ మీడియా వేధింపులు, సైబర్ క్రైం, గృహహింస, షీ టీమ్, భరోసా సెంటర్ అంశాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా బాల్యవివాహాలు చేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఆకతాయిలు వేధింపులపై షీ టీం 87126703982 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు.

కొల్లూరులో బెల్లం పట్టివేత

నవాబ్‌పేట, జూన్ 7 : మండలంలోని కొల్లూరుకు చెందిన సున్నాల కృష్ణయ్య కిరాణం దుకాణంలో బెల్లం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై కరుణ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. గ్రామంలోని హనుమాన్ ఆలయం పక్కనే బెల్టుషాప్ నిర్వహిస్తూ మద్యం, బెల్లం విక్